అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
సోమవారం 14, ఏప్రిల్ 2025 | సంపుటి :02 | సంచిక :57 | పేజీలు :04

## రేపు సీఎల్పీ భేటీ

- ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- భూభారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై చర్చ
- పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమాచారం

2లో..



## విధ్వంసమే కాంగ్రెస్ మోడల్..

4లో..

- తెలంగాణలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించింది
- కంచ గచ్చిబౌలి భూములపై స్పందించిన ప్రధాని
- కాంగ్రెస్ సర్కార్‌పై మోడీ సంచలన వ్యాఖ్యలు




# ఈశ్వర్ సామిల్ ఇష్టారాజ్యం

జనావాసాల మధ్య గల కలప కోత మిల్లులతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇండ్లు లేనప్పుడు వెలసిన సామిల్లులు ప్రస్తుతం గ్రామాలు, పట్టణాలు, నగరాల విస్తరణతో నివాసాల మధ్యకు చేరిపోయాయి. పగలు రాత్రి తేడా లేకుండా 24 గంటలు మిషన్లు పని చేస్తుండటంతో అందులో నుంచి వచ్చే శబ్ధం, దూళితో పలు రకాల వ్యాధుల బారినపడుతున్నారు. ఈక్రమంలోనే తమను రక్షించాలని బాధితులు అటవీశాఖ అధికారులకు మొర పెట్టుకుంటున్నారు. ఇలాంటి ఘటనే హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో తాజాగా వెలుగులోకి వచ్చింది. కమలాపూర్ మండలకేంద్రంలోని గూడూరు రోడ్డులో కొనసాగుతున్న సామిల్లుపై చర్యలు తీసుకోవాలని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. మిల్లు నుంచి వచ్చే సౌండ్, డస్ట్ పొల్యూషన్‌తో అల్లాడిపోతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అయితే.. స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుతున్నప్పటికీ సామిల్లును మరోచోటకు తరలించడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండటంఫై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మిల్లు యజమానికి అధికారుల అండ మెండుగా ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. - అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- అధికారుల సహకారం (మెండు) !
- కమలాపూర్‌లో జనావాసాల మధ్యనే టింబర్ డిపో
- పగలు రాత్రి తేడా లేకుండా పనిచేస్తున్న మిషన్లు
- సౌండ్, డస్ట్ పొల్యూషన్‌తో స్థానికుల తవస్థలు
- శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారినపడుతున్నామని గగ్గోలు
- తమను రక్షించాలంటూ అధికారులకు వేడుకోలు
- ఫారెస్ట్, గ్రామ పంచాయతీకి ఫిర్యాదులు
- గతంలోనూ సామిల్‌ను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు
- తాజాగా మరోమారు స్థానికులతో చర్చలు
- వివరాలు నమోదు.. డీఎఫ్‌వోకు రిపోర్టు..

2లో..

## ఆడుకుంటుండగా డోర్‌లాక్

- కారులో ఊపిరాడక అక్కాచెల్లెలు మృతి
- రంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం

3లో..





## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

- మరో ఇద్దరి పరిస్థితి విషమం !
- జనగామ జిల్లాలో ఘోర ప్రమాదం
- ఆగిఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు
- హన్మకొండ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా దుర్ఘటన

2లో..

## వేటగాళ్ల విద్యుత్ తీగలకు ఎలుగుబంటి బలి

మహాముత్తారం మండలంలో ఘటన



2లో..

## వచ్చేసింది భూభారతి


- పోర్టల్‌ను లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- తొలుత నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా..
- జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలు

4లో..

## జై భీం


3లో..

- ఘనంగా బాబాసాహెబ్ జయంతి వేడుకలు
- నేతలు, ప్రజాసంఘాల ఘన నివాళి



## ప్రాణంతీసిన ఈత సరదా

- క్వారీ గుంతలో మునిగి ఒకరు మృతి .. మరో ఇద్దరు గల్లంతు
- మహబూబాబాద్‌నగర్ జిల్లాలో ఘటన



సోమవారం
14.04.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

# ఈశ్వర్ సామిల్ ఇష్టారాజ్యం

- అధికారుల సహకారం (మెండు) !
- కమలాపూర్‌లో జనావాసాల మధ్యనే టింబర్ డిపో
- పగలు రాత్రి తేడా లేకుండా పనిచేస్తున్న మిషన్లు
- సౌండ్, డస్ట్ పొల్యూషన్‌తో స్థానికుల అవస్థలు
- శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారినపడుతున్నామని గగ్గోలు
- తమను రక్షించాలంటూ అధికారులకు వేడుకోలు
- ఫారెస్ట్, గ్రామ పంచాయతీకి ఫిర్యాదులు
- గతంలోనూ సామిల్‌ను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు
- తాజాగా మరోమారు స్థానికులతో చర్చలు
- వివరాలు నమోదు.. డీఎఫ్‌వోకు రిపోర్టు..




అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: జనావాసాల మధ్య గల కలప కోత మిల్లులతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇండ్లు లేనప్పుడు వెలసిన సామిల్లులు ప్రస్తుతం గ్రామాలు, పట్టణాలు, నగరాల విస్తరణతో నివాసాల మధ్యకు చేరిపోయాయి. పగలు రాత్రి తేడా లేకుండా 24 గంటలు మిషన్లు పని చేస్తుండటంతో అందులో నుంచి వచ్చే శబ్ధం, దూళితో పలు రకాల వ్యాధుల బారినపడుతున్నారు. ఈక్రమంలోనే తమను రక్షించాలని బాధితులు అటవీశాఖ అధికారులకు మొర పెట్టుకుంటున్నారు. ఇలాంటి ఘటనే హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో తాజాగా వెలుగులోకి వచ్చింది. కమలాపూర్ మండలకేంద్ర◌ంలోని గూడూరు రోడ్డులో కొనసాగుతున్న సామిల్లుపై చర్యలు తీసుకోవాలని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. మిల్లు నుంచి వచ్చే సౌండ్, డస్ట్ పొల్యూషన్‌తో అల్లాడిపోతున్నామని ఆవేదన వ్యక్తంచ◌స్తున్నారు. అయితే.. స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుతున్నప్పటికీ సామిల్లును మరోచోటకు తరలించడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండటంఓ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మిల్లు యజమానికి అధికారుల అండ మెండుగా ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని గూడూరు రోడ్డులో విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఈశ్వర్ సామిల్ టింబర్ డిపో పదేండ్ల కింద ఏర్పాటైంది. మిల్లు ప్రారంభించిన సమయంలో చుట్టపక్కల ఇండ్లులేకపోగా.. కాలక్రమేణా జనావాసాలు పెరిగిపోయాయి. ప్రస్తుతం నివాస గృహాల మధ్యనే కలప కోత మిల్లు కొనసాగుతోంది. అయితే.. నిత్యం మిల్లు నుంచి వచ్చే శబ్ధంతోపాటు దుమ్ముధూళితో చుట్టుపక్కల 20 ఇండ్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 24 గంటలపాటు మిషన్లు పనిచేస్తుండటంతో పలు రకాల వ్యాధులబారిన పడుతున్నారు. ఈక్రమంలోనే ఈశ్వర్ సామిల్ టింబర్ డిపోను మరో చోటకు తరలించాలని గతంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎల్కతుర్తి)కి ఫిర్యాదు చేశారు. కమలాపూర్ గ్రామ పంచాయతీకి కంప్లైంట్ చేశారు.

## తొమ్మిది నెలలు గడుస్తున్నా ..

స్థానికుల ఫిర్యాదుతో స్పందించిన అటవీశాఖ అధికారులు గత ఆగస్టులో సామిల్లును సందర్శించారు. చుట్టుపక్కల నివాసాల ప్రజల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లును మరోచోటకు తరలించ◌ాల్సిందే అని యజమాని మెండు రాజుకు సూచించగా.. 3 నెలలు సమయం ఇవ్వాలని కోరాడు. కాగా.. తొమ్మిది నెలలు గడుస్తున్నా ఇప్పటికీ మిల్లును షిఫ్ట్ చేయకపోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇదే విషయాన్ని డీఎఫ్‌వో దృష్టికి కూడా తీసుకెళ్లారు. దీంతో మరోమారు తాజాగా గురువారం ఎల్కతుర్తి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శిరీష, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రిసిల్ల, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అశోక్ సామిల్లును సందర్శించి స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. సామిల్లుతో వాళ్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. జనావాసాల మధ్య కొనసాగుతున్న సా మిల్లును వెంటనే చేయాల్సిందే అని ముక్తకంఠంతో స్థానికులు పట్టుబట్టారు. 24 గంటలు మిషన్ నడుస్తోందని, నిబంధనలకు విరుద్ధంగా జీరో కర్రను కోస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీంతో వివరాలు నమోదు చేసుకున్న అధికారులు డీఎఫ్‌వోకు నివేదిక పంపారు.

## డీఎఫ్ వోకు రిపోర్టు పంపాం...

**స్థానికులతో మాట్లాడి వాళ్ల స్టేట్‌మెంట్ తీసుకున్నాం. ఈశ్వర్ సామిల్ టింబర్ డిపో వల్ల సౌండ్, డస్ట్ పొల్యూషన్‌తో తాము చాలా ఇబ్బుందులు పడుతున్నామని, శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారినపడుతున్నామని తెలిపారు. కనీసం ఫోన్ కూడా మాట్లాడలేకపోతున్నామని ఫిర్యాదు చేశారు. వారితో మాట్లాడిన అంశాలను డీఎఫ్‌వోకు రిపోర్టు పంపాం.**

—డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రిసిల్ల,

# బాధిత కుటుంబానికి అండగా బాల్యమిత్రులు



అక్షర దర్బార్, ఇనుగుర్తి: ప్రార్థించే పెదాల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నట్లుగా ఇనుగుర్తి జెడ్పీహెచ్ఎస్ 1986-87 పదవ తరగతి బాల్య మిత్రులు అనుసరించారు. ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లెకు చెందిన గొంగళ్ల వెంకన్న అనారోగ్యంతో మృతి చెందగా వెంకన్నతో చదువుకున్న పదో తరగతి మిత్రులు కొంత నగదు జమచేసి సోమవారం వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి రూ.25వేల నగదు, 50 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో వద్దిరాజు చంద్రప్రకాష్, గంజి శ్రీనివాస్ రెడ్డి, కన్న సాంబయ్య, పరుపాటి వెంకన్న, బేతమళ్ళ భారతి, మార్క శ్యామ్, పబ్బ విజయ్, గండు రమేష్, కొమ్మనబోయిన ఐలయ్య, మాలోత్ రాములు నాయక్, వేములపల్లి ఉన్నారు.

# రేపు సీఎల్పీ భేటీ

- ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- భూభారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై చర్చ
- పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమాచారం

అక్షరదర్బార్, హైదరాబాద్: కాంగ్రెస్ శాసన సభాపక్ష సమావేశం రేపు నిర్వహించనున్నారు. శంషాబాద్ లోని నోవాటెల్ హోటల్‌లో ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ భేటీ కానుంది. ఇందులో నాలుగు అంశాలపై ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం. భూభారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై చర్చ జరగనుంది. ఈ మేరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇప్పటికే ప్రభుత్వ విప్‌లు సమాచారం అందజేశారు.

# వేటగాళ్ళ ఉచ్చుకు చలుగుబంటి బలి..

## మహాముత్తారం మండలం లో ఘటన

అక్షర దర్బార్, కాటారం:వేటగాళ్ళ విద్యుత్ తీగలు తగిలి ఎలుగుబంటి మృత్యువాత పడిన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పెగడపల్లి రేంజ్ పరిధిలోని చోటుచేసుకుంది.మహాముత్తారం మండలంలోని యత్నారం- సింగారం రోడ్డు మార్గంలోని అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు వన్యప్రాణులను హతమార్చి మాంసం విక్రయించేందుకు విద్యుత్ తీగలు అమర్చారు. తీగలకు ఎలుగు బంటి తగలడంతో అక్కడికక్కడే మృతిచెందింది. దీంతో మాంసాన్ని విక్రయించేందుకు దానిని కోసి చర్మం, గోళ్లను అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. గమనించిన స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అధ్యాపకురాలికి ఆర్థిక సహాయం

అక్షరదర్బార్, హనుమకొండ: గత జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కోరుట్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మ్యాథ్స్ లెక్చరర్ వుప్పుల అర్చనను సోమవారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఈవీ శ్రీనివాస్ రావు, కోస్గి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసులు, లెక్చరర్ సత్యనారాయణ, హనుమకొండ జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దాసరి మురళీధర్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అనంతరం చికిత్స కోసం ఆమెకు రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని కోస్గి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది అందజేశారు.

# మొట్లపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

**- ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్ కు గాయాలు**

అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్: యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్ కు ఆదివారం సాయంత్రం 5 గంటలకు రోడ్డు ప్రమాదం జరిగింది. వెంకటేశ్వర్లు కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంటకు వెళ్లి బైక్ పై వస్తుండగా భూపాలపల్లి జిల్లా మొగుల్లపల్లి మండలం మొట్లపల్లి వద్ద రోడ్డుకు ప్రక్కనుంచి మరో బైక్ వచ్చి ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఇద్దరికి గాయాలు అయ్యాయి. చికిత్స కోసం వెంకటేశ్వర్లు జమ్మికుంట లోనే ప్రైవేట్ చికిత్స పొందుతున్నాడు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

అక్షర దర్బార్, కేసముద్రం : అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఎంసిపిఐ మండల కార్యదర్శి మర్రిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమ్మినాపురం గ్రామ ఎంసిపిఐ పార్టీ శాఖ మహాసభను సోమవారం ఇరుప ప్రియాంక అధ్యక్షతన నిర్వహించారు. ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభలో బిచ్చ నాయక్, ఆంగోత్ మంగ్య, అశోక్, బి.రవి, పార్వతి, ఓర్సు సావిత్ర, కొట్టం సుశీల, బానోత్ జ్యోతి, కొంగర శ్రీను హాజరయ్యారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

- జనగామ జిల్లాలో ఘోర ప్రమాదం
- ఆగిఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు

అక్షరదర్బార్, జనగామ: జనగామ జిల్లాలో హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్టేషన్ ఘన్ పూర్ మండలం రాఘవపురం గ్రామ సమీపంలో కారు ఆగి ఉన్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొంది. దీంతో కారు నుజ్జునుజ్జుకాగా అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వీరిలో పురుషుడు, ఇద్దరు మహిళలు ఉన్నారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడగా పరిస్థితి విషమంగా ఉంది. హన్మకొండ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు సమాచారం. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


ఉప్పరపల్లిలో..


మరిపెడలో..


చిట్యాలలో..


పరకాలలో..


సంగెంలో..


వరంగల్ లో



హన్మకొండలో..

# జై భీమ్

- ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు
- నేతలు, ప్రజాసంఘాల ఘన నివాళి
- రోగులకు పండ్లు పంపిణీ

అక్షరదర్బార్, వరంగల్: సమసమాజ స్వాప్నికుడు, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించ◌ారు. వరంగల్ కాశీబుగ్గ జంక్షన్ వద్ద గల విగ్రహానికి మంత్రి కొండా సురేఖ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు ఉన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి, ఏఆర్ అదనపు డీసీపీ సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు తదితరులున్నారు.

## హన్మకొండలో ర్యాలీ..

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహించారు. కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్డు నుండి పోలీస్ హెడ్ క్వార్టర్స్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో అంబేద్కర్ ఫోటోలు, రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ప్రజలకు రాజ్యాంగం విలువను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

అక్షర దర్బార్,శాయంపేట : అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని మాజీ జెడ్పీటీసీ వంగాల రమాదేవి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆమె అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులను అందించారు. పండ్లు పంపిణీ చేశారు.

## నూగూరు వెంకటాపురం మండలంలో..

అక్షరదర్బార్, వెంకటాపురం: ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలంలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో  అంబేద్కర్ విగ్రహనికి దళిత, ఆదివాసి, పలు పార్టీల నేతల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, నివాళులర్పించి, మిఠాయిలు పంచి ఘనంగా వేడుకలు నిర్వహించారు. బెస్తగూడెం, రామచంద్రాపురం గ్రామంలో జయంతిని ఘనంగా నిర్వహించారు.

## అంబేద్కర్ జీవితం ఆదర్శం..

**- ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రరావు**

అక్షరదర్బార్, భూపాలపల్లిక్రైమ్: దేశ వ్యవస్థలన్నీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి లోబడి పనిచేస్తాయని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రరావు అన్నారు. అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. జిల్లా న్యాయసేవాధికర సంస్థ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## జీఎస్సార్, కలెక్టర్,ఏఎస్పీ నివాళి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జీఎస్సార్, కలెక్టర్ రాహుల్ శర్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్ ఘన నివాళులర్పించారు

## పరకాల నియోజకవర్గంలో..

అక్షర దర్బార్, పరకాల : పరకాల నియోజకవర్గం లోని పరకాల పట్టణం, నడికూడ, దామెరలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. పరకాల పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి. అదేవిధంగా పరకాల పట్టణంలో, నడికుడ మండల కేంద్రంలో, దామర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, కుల సంఘ నాయకులు అంబేద్కర్ కు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించుకున్నారు.

## ఆత్మకూరులో..

అక్షరదర్బార్, ఆత్మకూర్ : భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ మనదేశంలో పుట్టడం అదృష్టమని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి మండల యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్ ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, ప్యాడ్స్ అందించి మొక్కలు నాటారు.

## అంబేద్కర్ ను అవమానించింది కాంగ్రెస్సే..

అక్షరదర్బార్, భీమదేవరపల్లి : భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని బిజెపి కార్యాలయంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ను అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన విమర్శించారు. అంబేద్కర్ ని రాజకీయంగా మానసికంగా తీవ్రంగా దెబ్బతీసి  రెండుసార్లు  లోక్ సభ ఎన్నికలలో ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు.

## అంబేద్కర్ అందరివాడు..

అక్షర దర్బార్,కేసముద్రం : బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలోని అందరికీ చెందిన వాడని కేసముద్రం మండల సీనియర్ జర్నలిస్టు రవిచంద్ర అన్నారు. సోమవారం అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆదర్శ జీవితాన్ని, ఉద్యమ చరిత్రను, ఆయన ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ చరిత్రను అధ్యయనం చేయాలి

అక్షర దర్బార్,మరిపెడ : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్


పరకాలలో


ముల్కనూరులో


ఆత్మకూరులో


ఇనుగుర్తిలో

జీవిత చరిత్రను ప్రతి పౌరుడు అధ్యయనం చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, ఉల్లెపల్లి మాజీ సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ అన్నారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఉల్లెపల్లి లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## చిట్యాల మండలంలో..

అక్షరదర్బార్, చిట్యాల : సమాజ స్వప్నికుడు, దళిత బహుజనుల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను చిట్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ సంఘాలతో పాటు పలు యువజన సంఘాలు, రాజకీయ పార్టీలు ఘనంగా నిర్వహించారు. కూడళ్లలో అంబేద్కర్ విగ్రహాలకు  పూలమాలలను నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేకులు, స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు.

## సంగెంలో..

అక్షర దర్బార్, సంగెం : సంగెం మండల కేంద్రంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించి అనంతరం మహా అన్నదానం కార్యక్రమం దళిత నాయకులు మెట్టుపల్లి రమేష్, గుండేటి రాజకుమార్, గుండేటి శ్రీకర్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## ఇనుగుర్తి మండలంలో..

అక్షర దర్బార్, ఇనుగుర్తి: భారత రాజ్యాంగ నిర్మాత డా,,బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, ఇనుగుర్తి ఎంపీడీవో కార్యాలయంలో, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి ప్రజా సంఘాల నాయకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కమ్యూనిస్ట్ పార్టీల నాయకులు, కుల సంఘాలు, దళిత సంఘాల నేతలు పూలమాలలు వేసి భారతరత్న అంబేద్కర్ భారత దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

## వచ్చేసింది
# భూభారతి

- పోర్టల్ ను లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- తొలుత నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా..
- జూన్ 2 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలు

అక్షరదర్బార్, హైదరాబాద్: భూభారతి పోర్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. శిల్పకళా వేదికగా ప్రభుత్వ ఉన్నతాధికారులు, పలువురు మంత్రుల సమక్షంలో అమల్లోకి తెచ్చారు. భూభారతి పోర్టల్‌ను తొలుత ఎంపిక చేసిన నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకు వచ్చారు. జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఈ సేవలను విస్తరించనున్నారు. కాగా నేడు పోర్టల్‌ను ప్రారంభించనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం తన నివాసంలో సమీక్ష నిర్వహించి అధికారులకు దిశానిర్దేశం చేసిన సంగతి తెలిసిందే. ప్రజలు, రైతులకు అర్థమయ్యేలా, సులభమైన భాషలో పోర్టల్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పోర్టల్ బలోపేతానికి ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సీఎం అధికారులకు సూచించారు. వెబ్ సైట్‌తో పాటు యాప్‌ను పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించిన సంగతి విధితమే.



## హార్వెస్టర్ ఢీకొని మహిళా కూలి మృతి

### మరో మహిళకు తీవ్ర గాయాలు

అక్షర దర్బార్, టేకుమ : టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లి తాటివనం వద్ద సోమవారం సాయంత్రం హార్వెస్టర్ ఢీకొని దాసరి కనకమ్మ (55) అనే మహిళా కూలీ మృతి చెందగా, రాగుల వసంత అనే మరో మహిళ తీవ్రంగా గాయపడింది. స్థానికుల వివరాల ప్రకారం.. పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన మహిళా కూలీలు ఆటోలో టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లిలో కూలీ పనికి వెళ్తున్నారు. కూలీల ఆటో ముందు హార్వెస్టర్ వెళ్తుండగా, వెంకట్రావుపల్లె నుంచి బస్సు ఎదురుగా రావడంతో హార్వెస్టర్ ను డ్రైవర్ వెనక్కి తీసే ప్రయత్నంలో, వెనుక ఉన్న ఆటోని గమనించక ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో దాసరి కనకమ్మ మృతి చెందగా, రాగుల వసంతకి కాలు విరిగింది. హార్వెస్టర్ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## ఇసుక క్వారీల్లో
# సీరియల్ ఫైటింగ్

- డ్రైవర్ పై పానాతో దాడి చేసిన మరో డ్రైవర్
- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు
- పోలీస్ శాఖ పర్యవేక్షణ లోపంపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు

అక్షర, కాటారం:జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల్లో సీరియల్ లొల్లి తారస్థాయికి చేరుకుంది. ఒకరిపై ఒకరు దాడిచేసుకునేంతగా అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది. లోకల్, నాన్ లోకల్ డ్రైవర్లు గా విడిపోయి సీరియల్ ఫైటింగ్ చేసుకుంటున్నారు. స్థానికి పోలీస్ శాఖ పర్యవేక్షణలో లోపం ఏర్పడుతుండడం తో యుద్ధ వాతావరణ పరిస్థితులుగా మారుతున్నాయి. వెరసి సోమవారం ఓ డ్రైవర్ పై దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహాదేవపూర్ మండలానికి చెందిన లోకల్ డ్రైవర్ పూసుకుపల్లి క్వారీలో ఇసుకను లోడ్ చేయించడానికి సీరియల్ లైన్ పాటించకుండా వెళ్లేందుకు యత్నించాడు. ఈ క్రమంలో అక్కడే సీరియల్ కోసం వెయిట్ చేస్తున్న మరో నాన్ లోకల్ డ్రైవర్ ఆ లారీని అడ్డుకున్నాడు. దీంతో కోపోద్రిక్తుడైనా సదరు లోకల్ డ్రైవర్ తన లారీ కి సంబంధించిన పానా తో దాడి చేయగా మరో డ్రైవర్ నడుము భాగం పై గాయాలయ్యాయి.స్పందించిన మిగతా డ్రైవర్లు దాడి చేసిన వ్యక్తిని అడ్డగించి స్థానిక మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సమాచారం.

### ఈసారైనా ఎండ్ కార్డ్ పడేనా...?

గత కొన్ని నెలలుగా సీరియల్ పేరుతో రాజకుంటున్న సమస్యకు ఎండ్ కార్డ్ పడేనా అంటూ పలువురు లారీ డ్రైవర్లు చర్చించుకుంటున్నారు.లోకల్ లారీ డ్రైవర్లకు సీరియల్ విషయంలో ఓ కచ్చితమైన వెసులుబాటు కల్పించేలా పోలీస్ శాఖ ప్రత్యేక చొరవ తీసుకుంటే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. మరో వైపు నాన్ లోకల్ డ్రైవర్లు ఒప్పుకోకపోవవడంతోనే ఈ సమస్య మరింత జటిలంగా మారుతున్నదని వెంటనే పోలీస్ శాఖ తరుపున సద్దుమనిగే చర్యలు తీసుకోవాలని డ్రైవర్లు కోరుతున్నారు.దీనిపై సంబంధిత పోలీస్ శాఖ ఏ మేర చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిన అవసరం ఏర్పడింది.

## అనారోగ్యంతో
# వీఆర్ఏ మృతి

- నివాళులర్పించిన వీఆర్ఏల సంఘం నాయకులు

అక్షర దర్బార్, ఇనుగుర్తి : ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ సహాయకులు మల్లం ఐలయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, ఐలయ్య మృతి విచారకరమని మాజీ మహబూబాబాద్ జిల్లా వారసత్వ వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు బెజ్జం భరత్ కుమార్, కేసముద్రం మండల అధ్యక్షుడు గుండెల బుచ్చయ్య అన్నారు. సోమవారం ఐలయ్య మృత దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వానికి తమ సంఘం తరుపున



నివాళులర్పిస్తున్న వీఆర్ఏల సంఘం నాయకులు

ఐలయ్యకు రావాలసిన బెనిఫిట్స్ వచ్చేలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఐలయ్య దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ.రెండు వేలు కుటుంబ సభ్యులకు రంజిత్ సేవా సమితి ఫౌండేషన్ ద్వారా అందించారు. కార్యక్రమంలో బుచ్చయ్య, పిట్టల చరణ్, నాగెల్లి శ్రీను, సందీప్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన దశాబ్దాల కల

- ఎస్సీ వర్గీకరణకు జీవో విడుదల..
- దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ రికార్డు

అక్షరదర్బార్, హైదరాబాద్: అంబేద్కర్ జయంతి రోజున తెలంగాణలో ఎస్సీ ఉపకులాల దశాబ్దాల కల నెరవేరింది. ఎస్సీల వర్గీకరణకు సంబంధించిన అధికారిక ఉత్తర్వు (జీవో)ను ప్రభుత్వం ఇవాళ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఉప కులాలకు మొత్తంగా 15 శాతం రిజర్వేషన్లు అధికారికంగా అమల్లోకి రానున్నాయి. ఈమేరకు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో సర్కార్ గెజిట్‌ను విడుదల చేసింది. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణకు 59 ఉప కులాలను మూడు వేర్వేరు గ్రూపులుగా విభజించారు, ఈ విభజన జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని



జ్యుడిషియల్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా జరిగింది. సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా అత్యంత వెనుకబాటుకు గురైన 15 ఉపకులాలు గ్రూప్–ఏ కిందకు వస్తాయి. ఇక మధ్యస్థంగా లబ్ధి పొందిన 18 ఉపకులాలు గ్రూప్–బీలో ఉంటాయి. రిజర్వేషన్ల ద్వారా గణనీయమైన ప్రయోజనం పొందిన 26 ఉపకులాలు గ్రూప్–సీలో ఉంటాయి. కాగా, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టాన్ని అమలు చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

## విధ్వంసమే
# కాంగ్రెస్ మోడల్..

- తెలంగాణలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించింది
- కంచ గచ్చిబౌలి భూములపై స్పందించిన ప్రధాని
- కాంగ్రెస్ సర్కార్‌పై మోడీ సంచలన వ్యాఖ్యలు



అక్షరదర్బార్, హైదరాబాద్: హైదరాబాద్ కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. తెలంగాణ సర్కార్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రకృతిని నాశనం చేస్తూ, వన్య ప్రాణులకు హాని చేయడమే కాంగ్రెస్ పాలనగా మారిందని మండిపడ్డారు. హరియాణాలోని యమునా నగర్‌లో 800 మెగావాట్ల అధునాతన థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. గ్యారంటీల పేరుతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని ప్రధాని మోదీ విమర్శించారు. హామీల అమలును వదిలేసి, అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో బిజీగా ఉందని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేం పర్యావరణాన్ని కాపాడుతుంటే, వాళ్లు అటవీ సంపదను సర్వనాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లో ఇప్పటికే అన్ని పనులు నిలిచిపోయాయని తెలిపారు. అవినీతిలో కర్ణాటకను దేశంలోనే నంబర్‌వన్‌గా మార్చారని ఆరోపించారు.